ఫారం నెం .7

[చట్టం నెం.30/2013 లోని సెక్షన్ 19(1) మరియు రూలు25(1)ప్రకారం]

**రూడీ. ప్రకటన**

ఆర్ .సి.నెం.5793/2015-G1　　　　　　　　　　　　　　　　తేది: 11-05-2018

క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం **ఉద్దండరాయునిపాలెం** గ్రామములో గల 0.88 ఎకరముల భూమి ప్రజాహిత కార్యక్రమాల నిమిత్తం అనగా **"రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్ట్ "** ఆంధ్ర ప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ, విజయవాడ వారు ఏర్పాటు చేయుటకు అవసరమని అనుగుణమైన ప్రభుత్వముగా అధీకృతులైన గుంటూరు జిల్లా కలెక్టరు గారు భావించు చున్నందున సదరు భూముల యందు ఆసక్తి గల వ్యక్తులు అభ్యంతరములను దాఖలు చేసినందున చట్టం 30/2013 లోని సెక్షన్ 15 ప్రకారము విచారణ మీదట మరియు **ఆంధ్ర ప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ**, విజయవాడ వారు భూసేకరణకు అవసరమగు పైకము జమ చేసి యున్నందున సంతృప్తి చెందినవారై గుంటూరు జిల్లా కలెక్టరు గారు చట్టం 30/2013 (కేంద్ర చట్టం) లోని సెక్షన్ 19(1) ప్రకారము ఈ డిక్లరేషను చేయుచున్నారు.

**రూడీ. ప్రకటన**

దిగువ షెడ్యూలులో పేర్కొనిన 0.88 **ఎకరముల** భూమిగాని కొంచెం హెచ్చు తగ్గులలో గాని, చట్టం 30/2013 (కేంద్ర చట్టం) లోని సెక్షన్ 19(1) ప్రకారము ప్రజాహిత కార్యక్రమాలకు అనగా **"రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్ట్"** ఆంధ్ర ప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ, విజయవాడ వారు ఏర్పాటు చేయుటకు అవసరమని గుంటూరు జిల్లా కలెక్టరు గారు ధ్రువీకరించు చున్నారు .

**షెడ్యూలు**

**ప్రాజెక్టు పేరు : రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్ట్.**

**జిల్లా: గుంటూరు　　　　　మండలము: తుళ్ళూరు　　　　　గ్రామము : ఉద్దండరాయునిపాలెం**

| వరుస నెం. | సర్వే నెం | సబ్ - డివిజన్ నెం. | మొత్తము విస్తీర్ణము (ఎ.సెం) | సేకరించవలసిన విస్తీర్ణము (ఎ.సెం) | వర్గీకరణ | కేటగిరి | ఆసక్తి గల వ్యక్తుల పేర్లు మరియు చిరునామా | హద్దులు ఉత్తరముస. నెం. | హద్దులు తూర్పు స. నెం. | హద్దులు దక్షిణము స. నెం. | హద్దులు పడమర స. నెం. | చెట్లు, కట్టడాలు మొదలగు వాని వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 1 | 53 | డి2 | 0.38 | 0.38 | మెట్ట | పట్టా | తాడికొండ సదాశివరావు (వెంకట్రామయ్య) | 53- డి1 | 53- ఇ | 64 | 53-ఎ | --- |
| 2 | 59 | 2B | 0.50 | 0.50 | మెట్ట | పట్టా | తాడికొండ శ్రీనివాసరావు (సాంబశివరావు) | 59-2 ఎ | 58 | 59-2C | 60 | --- |
| **మొత్తం:** | | | | **0.88** | | | | | | | | |

స్పెషల్ డిప్యూటి కలక్టరు మరియు భూసేకరణ అధికారి, **ఆంధ్ర ప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ,** కార్యాలయము ఉద్దండరాయునిపాలెం నందు సదరు భూముల ప్లాను ఉంచినందున పనిదినములలో కార్యాలయ వేళలందు పరిశీలించుకొనవచ్చును.

భూసేకరణ వలన పునరావాస పునఃనిర్మాణము చేయవలసి వచ్చు కుటుంబముల సంఖ్య లేవు. అందువలన పునరావాస స్థలము గుర్తించబడలేదు. పునరావాస మరియు పునఃనిర్మాణ పధకము సంగ్రహ నివేదిక భూసేకరణ అధికారి ఉద్దండరాయునిపాలెం వారి కార్యాలయమునందు, ఏ.పి.సి.ఆర్.డి.ఎ వెబ్ సైట్ www.crda.ap.gov.in మరియు గుంటూరు జిల్లా కలెక్టర్ వారి వెబ్ సైట్ www.guntur.ap.gov.in నందు ఉంచబడినది.

ప్రాజెక్ట్ నిర్మాణ దశలో అవసరమైన భాగములో గనులు మరియు ఖనిజములు త్రవ్వుట / తొలగించుట / వినియోగించుట తప్ప భూసేకరణ షెడ్యూలు మిగిలిన భూములలో ఉన్న బొగ్గు గనులు, యినుపరాయి, పలకరాయి లేదా యితర ఖనిజములు అవసరములేదు.

స్థలము: గుంటూరు

తేది:

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ సేకరణ)
ఏ.పి సీ.ఆర్.డి.ఏ, యూనిట్ నెం.16,
ఉద్దండరాయునిపాలెం.

11/5

జిల్లా కలెక్టరు
గుంటూరు జిల్లా.

Im 06/5/18
JC